ప్రజాశక్తి
శుక్రవారం 6 అక్టోబర్ 2023 8 పేజీలు





గుంటూరు పల్నాడు

సన్నగిల్లుతున్న సాగు

- తగ్గిపోతున్న పంట విస్తీర్ణం
- సంక్షోభంతో వ్యవసాయానికి దూరమవుతున్న రైతులు
- పదేళ్లలో లక్షల ఎకరాల్లో పంటలకు దూరం


పొలాల మధ్యలో రియల్‌ఎస్టేట్ వెంచర్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో వ్యవసాయ జిల్లాగా పేరున్న గుంటూరు జిల్లాలో పదేళ్ల కాలంలో పంటల సాధారణ విస్తీర్ణం, సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గటం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, వ్యవసాయ సంక్షోభంతో రైతులు సాగుకు దూరమవుతున్నారు. కాగా వాణిజ్య పంటలతో పోలిస్తే ప్రధానమైన ఆహార పంట వరి విస్తీర్ణం గణనీయంగా తగ్గటం మరింత ఆందోళన కలిగిస్తోంది.

జిల్లాలో ఖరీఫ్ ప్రధాన సీజన్. ఈ సీజన్‌లోనే అత్యధిక విస్తీర్ణం సాగవుతుంది. 2014 రాష్ట్ర విభజన నాటి నుండి 2021 వరకూ, జిల్లాల విభజన జరిగిన 2022 సంవత్సరం, ప్రస్తుత సంవత్సరంలో ఖరీఫ్ సాగు తీరును పరిశీలిస్తే ఏటికేడు సాధారణ విస్తీర్ణం, సాగువుతున్న విస్తీర్ణం తగ్గడం స్పష్టమవుతోంది. మధ్యలో రెండు మూడేళ్లు సాగు భూమి పెరిగినట్లు కనిపించినా మొత్తంగా తగ్గుదల ఉంది.

జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగటం కూడా సాధారణ విస్తీర్ణం తగ్గటానికి కొంత కారణంగా ఉంది. రాజధాని పేరుతో సారవంతమైన భూములు తీసుకోవటం, మంగళగిరి, పొన్నూరు, మంగళగిరి, నర్సరావుపేట, గుంటూరు తదితర ▶ 2లో

(గత పది సంవత్సరాల కాలంలో జిల్లాలో సాధారణ విస్తీర్ణం, సాగు విస్తీర్ణం వివరాలు ఎకరాల్లో..
2022, 2023 సంవత్సరాల్లో విభజన అనంతరం గుంటూరు జిల్లాలో వివరాలు)

సంవత్సరం	సాధారణ విస్తీర్ణం	సాగు విస్తీర్ణం
2014	14,51,407	14,02,185
2015	14,44,567	12,45,520
2016	13,93,570	12,23,990
2017	13,38,035	13,49,010
2018	13,60,987	14,11,430
2019	13,35,867	13,87,072
2020	13,24,057	13,00,440
2021	13,07,312	12,66,995
2022	3,48,295	3,00,237
2023	3,38,752	2,32,132

బ్యాంకు అప్పు ఒత్తిడితో మహిళ మృతి

- మృతదేహంతో రహదారిపై బంధువుల ఆందోళన
- మోసం చేసిన మేనేజర్, మధ్యవర్తిపై చర్యల కోసం డిమాండ్
- చెదరగొట్టిన పోలీసులు - రోడ్డు పక్కనే మృతదేహం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్


జిబిసి రోడ్డుపై మృతదేహాన్ని ఉంచి ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు... మరిమ్మ (ఫైల్, ఇన్‌సెట్)

ప్రైవేటు బ్యాంకులో అప్పు తీసుకున్న మహిళ మోసపోవడంతోపాటు, వాటిని చెల్లించాలనే ఒత్తిడిని తాళలేక గుండెపోటుకు గురై మరణించారు. ఇది తెలిసిన బంధువులు ఆమె మృతదేహాన్ని రహదారిపై ఉంచి ఆందోళనకు పూనుకున్నారు. మండలంలోని చింతలపూడిలో గురువారం జరిగిన ఘటనపై స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పర్రె మరియమ్మ (40) గృహ నిర్మాణం కోసం ఏడాది కిందట ఓ ప్రైవేటు బ్యాంకులో రుణం కోసం సంప్రదించారు. రూ.18 లక్షల రుణం ఆమె ఖాతాలో జమైంది. అయితే ▶ 2లో

శిశువు కిడ్నాప్ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - గుంటూరు సిటీ

జిజిహెచ్‌లో శిశువు కిడ్నాప్ కేసులో నిందితురాలు, ఆమెకు సహకరించిన మరో మహిళను అరెస్టు చేసినట్లు కొత్తపేట సిఐ షేక్ అన్వర్‌బాష తెలిపారు. ఈ మేరకు విలేకర్లుకు వివరాలను ఆయన గురువారం వెల్లడించారు. గుంటూరులోని కొబ్బరికాయల సాంబయ్య కాలనీకి చెందిన షేక్ రోష్ని గతనెల 27న జిజిహెచ్‌లో ప్రసవించారు. అప్పటి నుండి 106వ వార్డులోనే వైద్యం పొందుతున్నారు. ఈ క్రమంలో ఈనెల 3న మధ్యాహ్నం 2.30 గంటలకు తన 8 రోజుల శిశువకు పాలు పట్టించిన రోష్ని నిద్ర పోయారు. గంటన్నర తర్వాత లేచి చూడగా శిశువు కనిపించకపోవడంతో కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు 3 బృదాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. సిసి ▶ 2లో


హెచ్‌ఎంలకు 'బంగారు తల్లి' ప్రోగ్రెస్ కార్డులను అందిస్తున్న ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ

శిబిరాల అనంతరమూ నిరంతర పరిశీలన

- కిశోర బాలికల్లో రక్తహీతన తగ్గించేందుకు బంగారు తల్లి
- చినతురకపాలెం సురక్ష ఆరోగ్య శిబిరంలో పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి పేదవానికీ వైద్య సేవలు అందించి, నిరంతర పర్యవేక్షణ ఉండేలా చేపట్టిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. నరసరావుపేట మండలంలోని చినతురకపాలెంలో గురువారం నిర్వహించిన శిబిరంలకెమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు చేపట్టిందన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నుండి పిడుగురాళ్లలో వైద్య కళాశాల ఏర్పాటు వరకు ▶ 2లో

సమస్యలు వింటూ.. ముందుకు సాగుతూ..

- మూడోరోజు ఉత్సాహంగా సిపిఎం ప్రజాచైతన్య పాదయాత్ర
- పలు ప్రాంతాల్లో హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు
- సమస్యలపై వెల్లువలా అర్జీలు - గూడు చెదరగొట్టకుండా కాపాడాలని వినతులు

ప్రజాశక్తి-తాడేపల్లి, తాడేపల్లి రూరల్



తాడేపల్లి పట్టణంలో పాదయాత్ర బృందానికి వినతిపత్రం ఇస్తున్న మహిళలు

ప్రజల ఆవేనలు వింటూ.. వారి నుండి నివేదనలు స్వీకరిస్తూ మంగళగిరి నియోజకవర్గంలో సిపిఎం చేపట్టిన పాదయాత్ర మూడోరోజైన గురువారం ఉత్సాహంగా సాగింది. పాదయాత్రకు ప్రజలు ఎక్కడికక్కడ ఘనస్వాగతం పలకడంతోపాటు తమ సమస్యలను, ఆవేదనలను వివరించి వినతిపత్రాలు ఇస్తున్నారు. ప్రధాన సమస్య ఇళ్లు, ఇళ్లస్థలాలు, పట్టాలు కావాలని అందుకు మీరు తమకు అండగా నిలవాలని సిపిఎం నాయకులను ప్రజలు కోరుతున్నారు. క్రిష్టియన్‌పేటలో సిఎం గన్నవరం వెళ్తున్న నేపథ్యంలో పాదయాత్ర వాహనాలు అక్కడ నిలపడానికి వీల్లేదని పోలీసులు హడావుడి చేశారు. సిపిఎం నాయకులు పోలీసులతో సమన్వయం చేసుకుని బకింగ్‌హామ్ కాల్వ బ్రిడ్జి ఇవతల అమరారెడ్డినగర్ ప్రాంతంలో నిలుపుదల చేయడంతో స్వల్ప వివాదం సద్దుమణిగింది.

గురువారం ఉదయం సుందరయ్యనగర్ లీలా సుందరయ్య కళా వేదిక దగ్గర నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్ర బృందానికి స్థానికులు పూలు జల్లుతూ హారతులు పడుతూ స్వాగతం పలికారు. మణిపాల్ ఆసుపత్రి, ▶ 2లో

మహిళపై కత్తులతో దాడి

ప్రజాశక్తి - గుంటూరు సిటి : మహిళను అడ్డగించి కత్తులతో దాడి చేసిన ఘటన నగరంలోని ఎల్ఐసి కాలనీలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... ఎస్వీఎన్ కాలనీలో నివాసం ఉంటే రాజా మధు కుమారి కుటుంబ కలహాల కారణంగా తన భర్తతో విడిపోయి తన కుమారునితో కలిసి ఉంటున్నారు. ఆమె భర్తపై దిశ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఆమె తన కుమారుణ్ణి ఎల్ఐసి కాలనీలోని విజ్ఞాన్ స్కూల్‌లో వదిలిపెట్టి వస్తుండగా ఆమె స్కూటీని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వడ్డి అడ్డగించారు. మరో ఇద్దరు వెనకనుండి వచ్చి కత్తులతో దాడి చేసి పరారయ్యారు. ఇది గమనించిన స్థానికులు ఆమెను 108 ద్వారా జిజిహెచ్‌కు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

శిశువు కిడ్నాప్ కేసులో ఇద్దరు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

కెమెరాల ఫుటేజిని పరిశీలించారు. ఓ మహిళ శిశువును సంచిలో పెట్టుకొని నేరుగా పల్నాడు బస్టాండ్‌కు వెళ్లారు. అక్కడి నుండి బస్సులో నరసరావుపేట, అక్కడి నుండి ఉప్పలపాడుకు వెళ్లినట్లు సిసి కెమెరా దృశ్యాలు లభ్యమయ్యాయి. నిందితురాలు కంబాల లక్ష్మిగా నిర్ధారించారు. శిశువును ఆమె అబ్బూరి వెంకటేశ్వరమ్మ, వీరబాబు దంపతులకు అప్పగించినట్లు గుర్తించి మహిళలిద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. నిందితురాలు లక్ష్మికి అప్పులున్నాయని, అందుకే ఎలాగైన డబ్బు సంపాదించాలని భావించారని సిఐ తెలిపారు. మరోవైపు వివాహమై 20 ఏళ్లయినా పిల్లలు పుట్టకపోవడంతో వెంకటేశ్వరమ్మ బాధపడుతుండేవారని, ఇదే విషయాన్ని లక్ష్మికి తరచూ చెబుతుండేవారని, ఎవరైనా పిల్లల్ని ఇస్తే వారికి డబ్బులిచ్చి పిల్లల్ని తానే పెంచుకుంటానని చెప్పేవారని సిఐ తెలిపారు. వెంకటేశ్వరమ్మ దగ్గర డబ్బులు తీసుకోవడం కోసం శిశువును లక్ష్మి అపహరించారని, ఇదే విషయాన్ని విచారణలో అంగీకరించారని చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు వివరించారు. కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన సిఐతోపాటు ఎస్ఐలు శ్రీవాస్‌రావు, లక్ష్మీనారాయణరెడ్డి, సిబ్బంది ఆంటోనీ, కె.కుమారి, ఎన్.రవి, వీరభద్రం, శ్రీకాంత్‌రెడ్డి, సునీతను ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ అభినందించారు.

శిబిరాల అనంతరమూ నిరంతర పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

గణనీయమైన మార్పులు చేపట్టినట్లు చెప్పారు. నరసరావుపేటలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 35 మంది డాక్టర్లను నియమించామని, నెలకు 300 ప్రసవాలు చేయడం ద్వారా రాష్ట్రంలో పల్నాడు జిల్లా ముందు వరసలో ఉందని తెలిపారు. పట్టణ ప్రాంతంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, మరిన్ని వైద్యశిబిరాల నిర్వహణకు చర్యలు చేపట్టామని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 72 వైద్యశిబిరాలు నిర్వహించామని, పరీక్షలు, వైద్యం అనంతరం నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. కిశోర బాలికల్లో రక్త హీనత తగ్గిచుటలో భాగంగా ఎక్కడా లేని విధంగా జిల్లాలో పాఠశాల విద్యార్థినులకు ప్రోగ్రెస్ కార్డు రూపంలో 'బంగారు తల్లి' కార్యక్రమమం ద్వారా కార్డులను అందిస్తున్నట్లు చెప్పారు. అందులో ఎప్పటికప్పుడు రక్త పరీక్షల వివరాలు నమోదు చేయడం పిల్లల తల్లిదండ్రుల సంతకం తీసుకోవడం వంటివి చేపట్టినట్లు తెలిపారు. అక్షరాశ్యత, సరాసరి జీవనం, కోనుగోలుశక్తి వంటి వాటిపై గుర్తించి జిల్లాలకు, రాష్ట్రాలకు ర్యాంకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లా 35 శాతం రక్త హీనత ఉన్న కిశోర బాలికలు ఉన్నారన్నారు. వారికి బడిలో అందించే పౌష్టిక ఆహారంతో పాటు ఇంటి వద్ద కూడా ఐరన్ రిచ్ పదార్థాలను అందించాలన్నారు. ఉద్యోగం కోసమే చదువు కాదని, మానసిక, సామాజిక వికాసానికి తోడ్పడుతుందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్నాడు జిల్లాకు చిన తురకపాలెం ఆదర్శ గ్రామమన్నారు. గ్రామానికి చెందిన యువకులు సుమారు 29 మంది డాక్టర్లు, 300 మంది పైచిలుకు ఇంజినీర్లు ఉన్నారన్నారు. 'బంగారు తల్లి' కార్యక్రమాన్ని చినతురకపాలెం నుండి ప్రారంభించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జెసి ఎ.శ్యాం ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి, జిల్లా విద్యా శాకాదికారి శ్యామ్యూల్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి మోహన్, తహశీల్దార్ ఆర్.వి రమణ నాయక్, ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ స్వామీ, సర్పంచ్ పి.ఖాజా, ఎంపిటిసి మౌలాలి పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం బంగారుతల్లి ప్రోగ్రెస్ కార్డులను పలు పాఠశాలల హెచ్ఎంలకు అందించారు.



కుంచనపల్లిలో హారతి





ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ పరిశీలన, తాడేపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న పాదయాత్ర బృందం

సమస్యలు వింటూ.. ముందుకు సాగుతూ..

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడ క్లబ్ మీదుగా గోకార్టింగ్ ఎదురుగా పొలాల గుండా సిఎస్ఆర్ కల్యాణ మండం రోడ్డులోకి పాదయాత్ర చేరుకుంది. ఇక్కడ ప్రధానంగా మురుగు సమస్య తీవ్రంగా ఉందని అపార్టుమెంట్ వాసులు వాపోయారు. మురుగునీరు నిలబడటంతో దోమల బెడద అధికంగా ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. పాదయాత్ర బృందం తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. అక్కడ నుంచి క్రిష్టియన్‌పేటకు పాదయాత్ర చేరుకుంది. అల్పాహారం అనంతరం అమరారెడ్డికాలనీ, యానాదుల కాలనీ, యర్ర మస్తాన్‌రెడ్డి కాలనీ ప్రాంతాల్లో పర్యటించింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో అర్జీలు పాదయాత్ర బృందానికి అందజేశారు. ప్రధాన సమస్యగా ఇళ్లు, ఇళ్లస్థలాలు, పట్టాలు ప్రభుత్వం ఇవ్వాలని విన్నవించారు. తమకు అన్ని సౌకర్యాలు ఉన్న ఇక్కడ నుంచి కదలించవద్దని కోరారు. ఇక్కడ తాము అన్ని రకాల సౌకర్యాలతో ఉంటున్నామని, ఎక్కడో రాజధాని సెంటు స్థలం మాకు వద్దని చెప్పారు. తాము ఇక్కడే ముమ్మాటికి ఉంటామని, పనులు కూడా కొద్దోగొప్పో దొరుకుతున్నాయని చెప్పారు. శ్మశానాల అవతల యానాదుల కాలనీ వాసులు పెద్దఎత్తున పాదయాత్రకు స్వాగతం పలికారు. తాము ఇక్కడే ఉంటామని, మరెక్కడి వెళ్లేది లేదని, అందుకు సిపిఎం చేసే అందోళనల్లో భాగస్వామ్యం అవుతామని చెప్పారు. అక్కడ నుంచి పాదయాత్ర గత ప్రభుత్వం రిజర్వ్ జోన్‌గా ప్రకటించిన యు1 రిజర్వ్ జోన్ పంట పొలాలను పరిశీలించారు. తమ ప్రభుత్వం వస్తే జోన్ ఎత్తివేస్తామని అప్పటి ప్రతిపక్ష నాయకుడు, నేటి సిఎం జగన్ చెప్పిన హామీ నేటికీ నెరవేరలేదు. జోన్ ఎత్తివేయడానికి రెండు శాతం పన్ను కట్టాలని సిఆర్‌డిఎ అధికారులు నిబంధన పెట్టడంతో రిజర్వ్ జోన్ సమస్య పరిష్కారం కాలేదు. అక్కడు నుండి యర్ర మస్తాన్‌రెడ్డి కాలనీ మదర్ థెరిస్సా కాలనీలోకి ప్రవేశించింది.

ఎక్కడున్న వారికి అక్కడే పట్టాలు ఇవ్వాలి : రామారావు

తాడేపల్లి పట్టణంలో వేలాది మంది పేదలు నివశిస్తున్న సుందరయ్యనగర్, మహానాడు, అమరారెడ్డినగర్, యానాదుల కాలనీ, యర్ర మస్తాన్‌రెడ్డకాలనీలతో పాటు ఇరిగేషన్, రైల్వే, కొండ పోరంబోకు స్థలాల్లో ఉంటున్న పేదలకు ప్రస్తుతం ఎక్కడుంటున్న వారికి అక్కడే పట్టాలివ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. సిఎం నివాసానికి కూత వేటు దూరంలో ఉంటున్న ఈ ప్రాంతాల్లో ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు. వివిధ పోరంబోకు స్థలాల్లో ఉంటున్న పేదలకు యుద్ధప్రాతిపదికన పట్టాలు మంజూరు చేయాలన్నారు. కాల్వ గట్ల సుందరీకరణ పేరుతో పేదలను వేరే చోటకు తరలించేందుకు ప్రభుత్వం చూస్తోందని, పేదలను అడవి లాంటి వేరే ప్రాంతాలకు తరలిస్తే వారి బతుకు ఛిద్రం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు యు1 రిజర్వ్ జోన్‌ను పన్ను చెల్లించకుండా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే రిజర్వ్ జోన్ ఎత్తివేస్తామని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కె.కరుణాకరరావు, కొత్తూరు శాఖ కార్యదర్శి డి.విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ ఇళ్లు తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. బాధితులకు సిపిఎం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

రూరల్ మండలంలో ఘన స్వాగతం

పేదల నివసించే ప్రాంతాలలో పేదలు పిడబ్ల్యూడి కాల్వకట్టపై వేసుకున్న ఇళ్లను రెగ్యులర్ చేసి పట్టాలు ఇవ్వాల్సిందేనని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి, మదర్‌థెరిస్సా కాలనీలో ప్రజా చైతన్య పాదయాత్ర సాగింది. బృందానికి పిడబ్ల్యూడి కాల్వకట్లపై నివసించే మహిళలు పెద్ద ఎత్తున హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం తమ సమస్యలను వివరించి వినతిపత్రాలిచ్చారు. స్థానికంగా ఉన్న సిసి రోడ్లు ఎత్తు పెంచి, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టాలని అర్జీలిచ్చారు. తమకు కనీస సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వాలని పారిశుధ్య కార్మికులు వినతిపత్రం ఇచ్చారు. పాశం రామారావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇళ్ల స్థలం ఇచ్చి, పక్కా గహాలు కట్టిస్తామని చెప్పిన వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వకపోగా కాల్వ కట్టల సుందరీకిరణ పేరుతో పిడబ్ల్యూడి కాల్వకట్లపై నివసించే పేదల ఇళ్లను తొలగించేందుకు పూనుకున్నారని విమర్శించారు. కుంచనపల్లిలోని సుమారు 200 కుటుంబాలు పేదలు కాల్వ కట్టల పై నివసిస్తున్నారని, ఇరిగేషన్ అధికారులు ఇల్లు తొలగించాలని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులు అమరావతిని రాజధానిగా కొనసాగించాలని ఆందోళన చేస్తుంటే, పేదలకు ఇళ్ల స్థలాలు రాజధానిలో ఇస్తామంటూ వైసిపి పేదలను మభ్యపెడుతోందన్నారు. ఒకవైపున ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు భారాలే స్తున్నాయని మండిపడ్డారు.

ఇదిలా ఉండగా ప్రజానాట్య మండలి కళాకారులు తమ గేయాలతో ఉత్సాహాన్ని నింపాచరు. పాదయాత్రలో కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.సూర్యారావు, ఇ.అప్పారావు, ఎం.రవి, ఎస్ఎస్ చెంగయ్య, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు నాయకులు డి.వెంకటరెడ్డి, బి.దుర్గారావు, వి.వెంకటేశ్వరరావు, వై.కమలాకర్, ఎం.రాజముని, డి.శ్రీనివాసకుమారి, కె.ఉషారాణి, ఎ.శౌరిబర్తులం, బి.గోపాల్‌రెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, ఎస్.ముత్యాలరావు, కె.బాబూరావు, కె.మేరి, బి.రామారావు, వై.కోటేశ్వరరావు, వై.బర్నబస్, ఐ.ఇస్సాక్, చిన్ని, కె.ప్రభాకర్, కొండబాబు, బాలాజీ, సిహెచ్.భుజంగరావు, యేషయ్య, ఎల్.ఆచారి, ఎ.రంగారావు, కె.వెంకటేశ్వరరావు, డి.విజయభాస్కరరెడ్డి, కె.యశోద పాల్గొన్నారు.

బ్యాంకు అప్పు ఒత్తిడితో మహిళ మృతి

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకు మేనేజర్, మధ్యవర్తి కలిసి నిరక్షరాస్యురాలైన మరియమ్మకు అబద్దాలు చెప్పారు. మంజూరైన రుణం రూ.3 లక్షలు కాగా పొరపాటున రూ.18 లక్షలు జమయ్యాయని నమ్మించి మిగతా రూ.15 లక్షలను తిరిగి తీసుకున్నారు. అయితే కొద్ది రోజుల తర్వాత మరియమ్మకు బ్యాంకు నుండి నోటీసు అందింది. తీసుకున్న రూ.18 లక్షల రుణతోపాటు వడ్డీ కలిపి రూ.22 లక్షలు చెల్లించాలని అందులో ఉంది. ఇది చూసి ఖంగుతిన్న మరిమమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసినా, స్పందనలో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. మరోవైపు మోసం చేసిన బ్యాంకు మేనేజర్ ట్రాన్స్‌ఫర్ అవడం, అప్పు చెల్లించాలనే ఒత్తిడితో గురువారం సాయంత్రం 4 గంటల తర్వాత గుండెపోటుకు గురై మృతి చెందారు. ఇది తెలిసిన మృతురాలి కుటుంబీకులు, బంధువుల ఆమె మృతదేహాన్ని జిబిసి రహదారిపై ఉంచి ఆందోళనకు దిగారు. బ్యాంకు మేనేజర్, మధ్యవర్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 6 గంటల నుండి గంటపాటు రోడ్డుపై బైటాయించడంతో భారీగా వాహనాలు నిలిచాయి. ఇది తెలిసిన పోలీసులు గ్రామానికి చేరుకుని ఆందోళన కారులను చెదరగొట్టారు. మృతదేహం ఉన్న మార్చురి బాక్సును రోడ్డు పక్కన పెట్టి వాహనాలను పునరుద్ధరించారు.

సన్నగిల్లుతున్న సాగు

(మొదటి పేజీ తరువాయి)

పట్టణాల చుట్టుపక్కల ఈ కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సాగు భూములు వినియోగించటం సాగు విస్తీర్ణం తగ్గుదలకు కారణమని అధికారవర్గాల అంచనా.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2014 నాటికి సాధారణ విస్తీర్ణం 14.51 లక్షల ఎకరాలుంటే జిల్లాల విభజన జరగక ముందు వరకూ (2021) పరిశీలిస్తే దాదాపు 1.50 లక్షల ఎకరాలు తగ్గి 13.07 లక్షలకు దిగజారింది. జిల్లాల విభజన అనంతరం కూడా సాధారణ విస్తీర్ణం తగ్గుదల కనిపిస్తోంది. సాగైన విస్తీర్ణం కూడా 2014లో 14.02 లక్షలు ఉంటే 2021లో అది 12.66 లక్షలకు పడిపోయింది. మధ్య మధ్యలో 2017, 2018 సంవత్సరాల్లో సాగు విస్తీర్ణం కొంత మెరుగ్గా ఉన్నట్లు కనిపించినా ఆయా సంవత్సరాల్లో కరువు ప్రభావం వల్ల ఖరీఫ్ సాగు ఆలస్యమై, రబీ పంటలు కలిపి వేయటం వల్ల పెరిగింది.

కౌలు రైతులకు దక్కని సాయం

జిల్లాలో కౌలు రైతులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. సుమారు 70 శాతం భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారు. అయితే వారికి తగిన పెట్టుబడిని ప్రభుత్వాలు అందించడం లేదు. బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించటంలో విఫలం అవుతున్నాయి. జిల్లాలో 2 లక్షలకుపైగా కౌలు రైతులుంటే అందులో కనీసం సగం మందికి కూడా గుర్తింపు కార్డులు, రుణాలు దక్కట్లేదు. ప్రభుత్వాల నుండి పరిహారం, సబ్సిడీలు ఇతర సదుపాయాలకు నోచుకోవట్లేదు.దీనికి తోడు జిల్లాలో మిర్చిలో, పత్తి పంటలో తెగుళ్లు, నకిలీలతో దిగుబడి తగ్గిపోయి, రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రతి ఏటా 50 నుండి 60 మంది కౌలు రైతులు బలవన్మరణానికి పాల్పడుతున్నారు.

గతేడాది మిర్చిలో తెగులు వచ్చి జిల్లా మొత్తం పూర్తిగా పంట నష్టం వచ్చింది. ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి సాయం అందలేదు. అంతకు ముందు రెండు, మూడేళ్లపాటు పత్తిలో గులాబీ పురుగు ప్రభావంతో దిగుబడులు తగ్గాయి. జిల్లాలో ప్రధానంగా వరి, పత్తి, మిర్చి ప్రధాన పంటలు. అయితే వాణిజ్య పంటలైన పత్తి, మిర్చితో పోలిస్తే ఆహార పంట అయిన వరి విస్తీర్ణం తగ్గుతుంది. నాగార్జున సాగర్ కుడికాలువ, కృష్ణా పశ్చిమ డెల్టాకు సకాలంలో నీరు విడుదల చేయకపోవటంతో వరి విస్తీర్ణం తగ్గుతోంది. ఒకప్పుడు కాల్వ నీటిపై ఆధారపడి వరి పంట వేసే వారు. ఇప్పుడు నీరు ఎప్పుడు వస్తుందో తెలియక డెల్టా ప్రాంతంలో వెద పద్ధతికి మరలిపోయారు. 2014లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో వరి సాధారణ విస్తీర్ణం 5,99,630 ఎకరాలుంటే జిల్లాల విభజ నాటికి (2021లో) 4,98, 952 ఎకరాలకు పడిపోయింది. ఇక మిర్చి, పత్తి పంటలు ముందటి ఏడాది వచ్చిన అనుభవాలతో రైతులు ప్రతిఏటా పంటలను మారుస్తున్నారు.

ఆరోగ్య సురక్ష క్యాంపును పరిశీలించి కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎల్.బి.నగర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను నగర కమిషనర్ కీర్తి చేకూరి పరిశీలించారు. క్యాంప్‌కి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి సంఖ్యకు అనుగుణంగా క్యాంప్‌లో మౌలిక వస తులు కల్పించాలని, అవస రమైతే సచివాలయ కార్యదర్శుల సేవలు వినియోగించు కోవాల న్నారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోకపోయినా నేరు గా క్యాంప్‌కి వచ్చిన వారికి స్పాట్ రిజిస్ట్రేషన్‌తో వైద్య పరీక్షలు చేసుకోవచ్చున్నారు. అలాగే పురుషులకు, మహిళలకు వేర్వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాస రావు, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఈ.ఈ. కోటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్టు



మోటార్ సైకిళ్ల నిందితులతో పోలీసులు, స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు

ప్రజాశక్తి - వినుకొండ : చెడు వ్యసనాలకు బానిసలై మోటారు సైకిళు దొంగతనం చేసి వాటిని విక్రయిస్తూ జల్సా చేస్తున్న ఇద్దరు యువకులను వినుకొండ పోలీసులు అరెస్టు చేసినట్లు పల్నాడు జిల్లా ఏఎస్పి ఎస్.కె చంద్రశేఖర్ తెలిపారు.వివిధ ప్రాంతాల్లో వారు దొంగలించిన 32 ద్విచక్ర వాహ నాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. వినుకొండకు చెందిన ఓ వ్యక్తి తన ఇంటి ముందు ఉంచిన ఏపీ జీరో సెవెన్ బియు 4237 నెంబర్ గల హోండా యూనికాన్ వాహనం చోరీకి గురైందంటూ ఈ నెల 3వ తేదీన పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని, ఈ క్రమంలో వాహన తనిఖీల్లో భాగంగా పట్టణంలో పట్టణ సిఐ సాంబ శివ ఆధ్వర్యంలో 4వ తేదీ సాయంత్రం వాహన తనిఖీలు చేస్తుండగా ఇరువురు యువకులు వాహనంపై వేగంగా వెళ్లటం సిబ్బంది చూసినట్లు చెప్పారు. వాహనాలు ఆపి బండి పేపర్లు చూపించమని ప్రశ్నించగా ఆ యువకులు తడబడ్డారని, దీంతో పట్టుబడిన వాహనం నెంబరు. చోరీకి గురైన వాహనం నెంబరు ఒకటే కావడంతో వారిని అరెస్టు చేసిన పోలీస్ స్టేషన్ తరలించి విచారించినట్లు చెప్పారు. నిందితులు నరసరావుపేటకు చెందిన పసుమర్తి సంతోష్, శిఖ ఉదయ శంకర్ బాబు పలు ప్రాంతాలలో పార్కింగ్ చేసిన వాహనాలను మారు తాళా లను ఉపయోగించి మొత్తం 32 ద్విచక్రవాహనాలను దొంగిలించినట్లు నిందితులు అంగీకరించారని అన్నారు. వివిధ ప్రాంతాల్లో దాచిన 31 వాహనాలను వినుకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించామని. నిందితులను. కోర్టులో హాజరు పరిచినటు తెలిపారు. కాగా చోరీకి గురైన వాహ నాలు. నరసరావుపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 11 వాహనాలు, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 5, టౌన్ స్టేషన్ పరిధిలో 2, వినుకొండ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 4. ఈపూరు,అమరావతి,శావల్యాపురం రాజు పాలెం పరిధిలో ఒక్కొక్క వాహనం చోరీ చేశారని, మరో ఆరువాహనాలను గుర్తిం చాల్సి ఉందని ఏఎస్పి వెల్ల డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్ళ ముందు ఎవరికి వారే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుని చోరీల నివారణకు పోలీసులకు సహ కరించాలని కోరారు. అలాగే, ప్రతి వీధిలో పరస్పర అవ గాహనతో ప్రజలే వీధుల్లో కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు వల్ల నిందితులను త్వరగా గుర్తించడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిఎస్పి మహేష్, వినుకొండ టౌన్ సిఐ సాం బశివరావు, ఎస్సైలు చెన్నకేశవులు, స్వర్ణలత పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-పెదకూరపాడు

లారీ, ప్యాసింజర్ ఆటో ఎదురెదురు ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందినట్లు పెదకూరపాడు ఎస్సై వెంకట్రావు గురువారం తెలిపారు. పోలీసులు కథనం ప్రకారం బలుసు పాడు, పరస గ్రామాల మధ్య లో ఆ రెండు వాహనాలు ఢీ కొట్టుకున్నాయి. ఈ ఘట నలో ఆటో డ్రైవర్ చిన్న మరియదాసు మృతి చెందాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

భార్య,అత్తపై కత్తితో దాడి

ప్రజాశక్తి - రెంటచింతల: మద్యం తాగి ఇంటికి వచ్చిన భర్తను నిలదీసిన భార్యపై. అడ్డొచ్చిన అత్తపై కత్తితో దాడి చేసిన ఘటన రెంటచింతలలోని అంబేద్కర్ కాలనీలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ శామ్యూల్ రాజీవ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు మామిడి జాన్ మద్యం మత్తులో తన భార్య సుశీలపై కత్తితో దాడి చేస్తుండగా, అత్త శాం తమ్మ అడు కోవడంతో ఆమెకు గాయాలయ్యాయి. సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐతెలిపారు.

బంగారం, వెండి అపహరణ

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని వడ్డెర బావి సమీపంలోని ఓ ఇంట్లో భారీ చోరీ బుధవారం జరిగింది. సంఘటన స్థలాన్ని కారంపూడి సిఐ దార్ల జయకుమార్, ఎస్ఐ శామ్యూల్ రాజీవ్ కుమార్ పరిశీలించారు. బాధితులను అడిగి తెలుసుకున్న వివరాల ప్రకారం, ఈ నెల 2వ ఏదీ రాత్రి ఏలే పుల్లారావు, రమణకుమారి దంపతులు గుంటూరులోని ఓ వేడుకకు వెళ్లారు. బుధవారం రాత్రి తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళాలు పగులగొట్టి తలు పులు తీసి వున్నాయి. డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్ళి రూ.13500 నగదు, బంగారు నక్లెస్,చైన్, 3 ఉంగరాలు, మాటీలు, వెండి వస్తువులు 14 తులాల పట్టీలు వెండిగిన్నె, కుందులు, గ్లాసులు,



చోరీకి గురయ్యాయి. మొత్తం 84 గ్రాముల బంగారం, 60 తులాల వెండి అపహరణకు గురైనట్లు బాధితులు తెలిపారు. గుంటూరు నుంచి వచ్చిన క్లూస్ టీం వేలి ముద్రలు సేకరించారు. బాధితులు పుల్లారావు కరెంట్ పనులు, భార్య రమణ కుమారి మిషన్ కుట్టి జీవనం సాగిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. ముగ్గురు కన్నా ఎక్కువ మంది వ్యక్తులే దొంగతనానికి వచ్చి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 35,215
మిర్చి ఎగుమతి	: 37,007
మిర్చి నిల్వ	: 11,506

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 23,500
నెం.5	11,500 - 18,000
273	18,000 - 20,000
341	14,000 - 22,500
సూపర్ 10	17,500 - 20,000
నాన్ ఎసి	
తేజ	9,000 - 24,000
బడిగి	14,000 - 26,000
దేవనూరు డీలక్స్	10,500 - 19,500
తాలుకాయలు	5,000 -14,500
ఎసి	
334	10,000 - 22,700
నెం.5	10,000 - 19,200
273	14,000 - 19,500
341	11,500 - 21,500
4884	18,500 - 18,500
తేజ	10,000 - 24,000
బడిగి	15,000 - 25,000
దేవనూరు డీలక్స్	14,500 - 19,000
తాలుకాయలు	6,000 -13,000

మొబైల్ ఫోన్ రికవరీ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ ముప్పాళ్ళ గ్రామానికి చెందిన కోటేశ్వరరావు వివో కంపెనీ మొబైల్ ఫోను కొద్దిరోజుల క్రితం చోరీకి గురైంది. ఈ విషయమై బాధితుడు ఫిర్యాదు చేయగా స్పం దించిన ఎస్సై ఫిరోజ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను గురువారం స్వాధీనం చేసుకున్నారు.



బాధితుడికి మొబైల్ ఫోన్‌ను అందజేస్తున్న ఎస్ఐ షేక్ మహమ్మద్

అనంతరం కోటేశ్వరరావుకు తన మొబైల్ ఫోన్‌ను తిరిగి అందజేశారు.

బాలిక అదృశ్యం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

బాలిక అదృశ్యమైన సం ఘటన సత్తెనపల్లి మండలం రెంట పాళ్ళలో బుధవారం రాత్రి జరిగింది. ఈ గ్రామానికి చెందిన బాలిక రాయల సిరివల్లి. ఈ మేరకు బాలిక తల్లి అంకమ్మ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రాయల సిరివల్లి

కోర్టు నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
AS 48/2023

బిట్వీన్
యలవర్తి పార్వతి (డైడ్) మరియు 2 ఇతరులు ... అప్పిలెంట్స్
ఎదిరి
యలవర్తి భానుమతి ... రెస్పాండెంట్
నోటీసు టు :
యలవర్తి భానుమతి భర్త రామస్వామి, అడ్రస్ : చేబ్రోలు గ్రామం, పోస్ట్ అండ్ మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు గల అప్పీలును అప్పిలెంట్లు రెస్పాండెంట్ పై క్రింద కోర్టులో తీర్పును బట్టి దాఖలు చేయగా సదరు అప్పీలులో పై కోర్టు నుండి నోటీసులు పంపినను ముట్టనందున మీ యొక్క నోటీసును పేపరు ప్రకటన ద్వారా తెలియపరచ గలందులకు వాయిదాను ది. 19-10-2023నకు వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా తేది అనగా ది. 19-10-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలను ప్రత్యక్షంగా గానీ, లేదా పరోక్షంగా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం చేయుదురని యిందుమూలంగా మీకు తెలియపరచడమైనది.

వాయిదాతేది: 19-10-2023

ఎ.ఆంజనేయ ప్రసాద్,
అప్పిలెంటు తరఫు అడ్వకేటు, గుంటూరు.

మహారాజశ్రీనరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.227/2021 in I P.36/2000

బిట్వీన్
నూతలపాటిపుల్లారావు. ... పిటిషనర్
వర్సెస్
1. పిడికిటి లక్ష్మీనారాయణ& వగైరాలు...రెస్పాండెంట్లు
టు :
1: పిడికిటి లక్ష్మీనారాయణ S/o రామయ్య, డోర్ నెం. 12-1-15, గాలికోటయ్య స్కూల్ దగ్గర, ప్రకాష్‌నగర్, నరసరావుపేట టౌన్, పల్నాడుజిల్లా.
5 : హారిక ఎంటర్ ప్రైజెస్, దాచేపల్లి రిప్ బై ఇట్స్ పార్టనర్ వి.కాశీవిశ్వనాథం, R/o దాచేపల్లి గ్రామం & మండలం, పల్నాడుజిల్లా.

సదరు పై నెంబరు పిటీషన్‌లోని పిటీసనరు, రెస్పాండెంట్లు 1 & 5 లకు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు రెస్పాండెంట్లకి పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం ది. 20-10-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకి మీరు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది: 20-10-2023

పిటీషనరు తరఫు న్యాయవాదులు,
పి.హరినాథబాబు,
బి.సలీమ్
అరండల్‌పేట, నరసరావుపేట.

COURT NOTICE
IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, TENALI
I.A. 567/2023 in OS 273/2023

Between :
1. Jonnala Srinivasa Reddy
2. Chedepudi Lakshmi
...Petitioners / Plaintiffs
And
Kusam Siva Reddy & Others
... Respondents / Defendants

To,
R1. Kusam SivaReddy S/o Sakala Reddy, D.No. 11-133, Vallabha puram (V) Kollipara Mandalm.

పై నెంబరు దావాలో IA 567/2023 న Injunction Petition ను యీ పిటీషనర్లు దాఖలు చేయగా 1వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది. 20-10-2023వ తేదీకి పై కోర్టులో వాయిదా వున్నది. సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో మీరుగానీ మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున దావా పిటీషను తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదా : 20-10-2023
తెనాలి.

ఇట్లు
పి.వెంకటేశ్వరరావు,
వాదుల తరఫు అడ్వకేటు.

COURT NOTICE
IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, TENALI
OS 273/2023

Between :
1. Jonnala Srinivasa Reddy
2. Chedepudi Lakshmi ... Plaintiffs
And
Kusam Siva Reddy & Others
.... Defendants

To,
D1. Kusam SivaReddy S/o Sakala Reddy, D.No. 11-133, Vallabha puram (V) Kollipara Mandalm.

పై నెంబరు దావా పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం వాదులు మీ పై దావా దాఖలు చేయగా సదరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది. 20-10-2023వ తేదీకి పై కోర్టులో వాయిదా వున్నది. సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో మీరుగానీ మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదా : 20-10-2023
తెనాలి.

ఇట్లు
పి.వెంకటేశ్వరరావు,
వాదుల తరఫు అడ్వకేటు.

మహారాజశ్రీనరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.33/2022 in I.A.227/2021 in I P.36/2000

బిట్వీన్
నూతలపాటిపుల్లారావు. ... పిటిషనర్
వర్సెస్
1. పిడికిటి లక్ష్మీనారాయణ& వగైరాలు...రెస్పాండెంట్లు
టు :
26 : చేదెళ్ళ పద్మావతి W/o సీతారామయ్య, R/o దాచేపల్లి గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడుజిల్లా.
27 : చేదెళ్ళ సంతోష్ S /oసీతారామయ్య, R/o డోర్ నెం. 109, జానపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం, పల్నాడుజిల్లా.
29 : దాసరి నరసింహారావు, S /o వెంకట నరుసు R/o ముత్యాలంపాడు గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడుజిల్లా.

సదరు పై నెంబరు L.RS పిటీషన్‌లోని పిటీసనరు, రెస్పాండెంట్లు 26, 27 & 29లకు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు రెస్పాండెంట్లకి పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం ది. 20-10-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకి మీరు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది: 20-10-2023

పిటీషనరు తరఫు న్యాయవాదులు,
పి.హరినాథబాబు,
బి.సలీమ్
అరండల్‌పేట, నరసరావుపేట.



ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కారంపూడి విద్యార్థులు

ప్రజాశక్తి - కారంపూడి

ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఆదివారం నరసరావుపేటలోనీ శంకర భారతిపురం జెడ్‌పి పాఠశాలలో అండర్-18 బాల, బాలికల జిల్లా జట్లు ఎంపికలు చేపట్టారు. ఈ పోటీల్లో మండల కేంద్రమైన కారంపూడి బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. పదో తరగతి విద్యార్థులైన షేక్ షారుక్, సిహెచ్.నాగవర్ధన్, కామాక్షి, అనూష, 9వ తరగతి విద్యార్థిని షాన్వాజ్, 8వ తరగతి విద్యార్థి ఏసమ్మ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు హెచ్ఎం అనంత శివ తెలిపారు. చిత్తూరు జిల్లా యదమరిలో ఈనెల 20, 21, 22 తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని పిఇటిలు స్వర్ణ రాజు, శ్రీనివాసరావు తెలిపారు. ఎంపికైన వారిని ఉపాధ్యాయులు అభినందించారు.


ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులు

ముక్త్యాల రాజాకు కెసిపి ఉద్యోగుల ఘన నివాళి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

రాజా వాసిరెడ్డి రామ గోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్ (ముక్త్యాలరాజా) 106వ జయంతి వేడుకలు విజయపురిసౌత్‌లో కెసిపి ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెసిపి పార్కు సెంటర్లో ముక్త్యాలరాజా విగ్రహానికి మాచర్ల కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కెసిపి జనరల్ మేనేజర్ వి.వెంకట రమణ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించటానికి ముక్త్యాలరాజు మూల పురుషుడన్నారు. ఆయన సొంత నిధులను ఖర్చు పెట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నమూనాలను తయారు చేయించారని, ఆ రోజుల్లో డాక్టర్ ఖోస్లా కమిటి సాగర్ వచ్చినప్పుడు ఈ ప్రాంత ప్రజలను సంఘటిత పరిచి ఇక్కడి అటవీ ప్రాంతంలో రోడ్డు మార్గాన్ని ఎంతో వ్యయప్రయాసాలకోర్చి నిర్మించారని చెప్పారు. ఖోస్లా కమిటికి సాగర్ ప్రాజెక్టు నిర్మించటం వలన గుంటూరు, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం జిల్లాల రైతుల పొలాలు సస్యశ్యామలమవుతాయని తెలియజెప్పి ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు వచ్చేలా కృషి చేశారని వివరించారు. కార్యక్రమంలో డిజిఎంలు రామకోటేశ్వరరావు, ఆనంద్‌రెడ్డి, ఎజిఎంలు వెంకటేశ్వరరావు, రామిరెడ్డి శ్రీనివాసరావు, సీనియర్ మేనేజర్‌లు శేషంరాజు, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, అదిశేషు, ఫణీంద్ర, వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఐఎన్‌టియుసి అధ్యక్షులు శివయ్య, జనరల్ సెక్రెటరీ కె.లక్ష్మీనారాయణ, శ్రీనివాసరెడ్డి, సిఐటియు జనరల్ సెక్రటరీ బి.మహేష్ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ఆదరణ మానవ సేవా సహాయ సమితి కార్యదర్శి పలుకూరి జోసెఫ్‌బాబు ఆధ్వర్యంలో విజయపురిసౌత్‌లోని లాయల్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ చర్చిలో గురువారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఏపీఆర్జేసీ అధ్యాపకులు పి.సుబ్బారెడ్డి సహకారంతో వీటిని ఏర్పాటు చేయగా స్థానిక ఎస్‌బిఐ మేనేజర్ ఫణీంద్రకుమార్ ద్వారా అందించారు.

నేడు ఆటో కార్మికుల చలో విజయవాడ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఆటో కార్మికుల సమస్యలపై శుక్రవారం నిర్వహించే చలో విజయవాడను జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి ఎం.హరిపోతురాజు పిలుపు నిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్, కళామందిర్ సెంటర్, వేలూరు ఆటో పాయింట్, పసుమర్రు, నాదెండ్ల, యడ్లపాడు తదితర ఆటో పాయింట్ల వద్ద, తుర్లపాడు, మానుకొండ వారిపాలెం, ఉప్పలపాడు, పెదనందిపాడు ఆటోలు ఆగే ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీతో ప్రచారం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రమాదకరమైన మోటార్ వాహన చట్ట సవరణ చేయగా దాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు వైసిపి ప్రభుత్వం జీవో 21ను జారీ చేసిందన్నారు. రవాణా రంగంపై తీవ్రమైన భారాలు మోపుతున్నారని విమర్శించారు. గతంలో ప్రమాదాలు జరిగి ఎవరైనా చనిపోతే వాటిని ప్రమాదంగా



ఎఫ్ఐఆర్‌లో రాసేవారని, కొత్త చట్టంలో హత్యలుగా నమోదు చేయాలని ఉందని తెలిపారు. రవాణా రంగం నుండి ఏడాదికి రూ.3.5 లక్షల కోట్ల ఆదాయాన్ని పొందుతున్న ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికుల కోసం రూపాయి కూడా ఖర్చు చేయడం లేదన్నారు. కేరళ, తమిళనాడులో మాత్రమే రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులున్నాయని, ఆంధ్రప్రదేశ్‌లోనూ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పి.రాజు, కె.రాజు, విల్సన్, పుష్పరాజు పాల్గొన్నారు.

రొంపిచర్ల మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ రాజీనామా

మహిళకు న్యాయం చేయలేని స్థితిలో పదవి అనవసరమని చేస్తున్నట్లు ప్రకటన


విలేకర్లతో మాట్లాడుతున్న బత్తుల చిన్నమ్మాయి

ప్రజాశక్తి - రొంపిచర్ల

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బత్తుల చిన్నమ్మాయి తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో గురువారం తన భర్త బత్తుల రామకృష్ణ, అనుచరులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. యార్డు చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి కొద్దికాలమే అయ్యిందని, ఈ కాలంలోనూ తన పదవికి తాను న్యాయం చేశానని చెప్పారు. ఇప్పటి వరకూ తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తమ సొంతూరైన సంతగుడిపాడులో ఇటీవల వినాయకుని విగ్రహం నిమజ్జనం అనంతరం జరిగిన గొడవల్లో ఒక మహిళకు తీవ్ర గాయాలు కావడంతో నరసరావుపేటలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, కోమాలోకి వెళ్లిన ఆమె చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయకుండా స్టేషన్ చుట్టూ తిప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఒక మహిళకు న్యాయం చేయలేని స్థితిలో తాను పదవిలో కొనసాగడం శ్రేయస్కరం కాదని భావించి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా లేఖను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, మార్కెట్ యార్డు ఉన్నతాధికారులకు పంపుతున్నానని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు సిహెచ్.అంజిరెడ్డి, ఒ.శ్రీను, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


బుట్టల ఏర్పాటు, నిర్వహణపై రైతులకు వివరిస్తున్న అధికారులు

పత్తిలో ఎకరాకు పది బుట్టలు పెట్టండి

గులాబి పురుగు నివారణపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పత్తిలో ఎకరాకు పది లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా గులాబి పురుగు ఉధృతిని తగ్గిచొచ్చని వ్యవసాయ శాఖ అడిషనరల్ డైరెక్టర్ విజయలక్ష్మి చెప్పారు. ఆత్మ-గుంటూరు ఆధ్వర్యంలో రైతు శిక్షణ శిబిరాన్ని మండలంలోని కావూరులో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి శ్రీలత అధ్యక్షత వహించగా విజయలక్ష్మి మాట్లాడుతూ లింగాకర్షక బుట్టలను వాడే విధానాన్ని వివరించారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళి, ఆత్మ పీడీ పి.రామాంజనేయులు మాట్లాడుతూ రైతులంతా సామూహికంగా బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని, అప్పుడే మంచి ఫలితాలు ఉంటాయని చెప్పారు. జిల్లా వనరుల కేంద్రం డిడిఎం శివకుమారి, జిల్లా ఏరువాక శాస్త్రవేత్త జి.రమేష్ మాట్లాడుతూ పైరు వయస్సు 100 రోజులు దాటిన తర్వాత సింథటిక్ పైరుత్రాయిడ్స్ వాడొద్దని, సాధారణ మందులైన ప్రోపినోపాస్ వాడాలని, పైపాటుగా కాంప్లెక్స్ ఎరువులు వేసుకోవాలని సూచించారు. నరసరావుపేట ఎడిఎ పి.మస్తానమ్మ మాట్లాడుతూ పత్తిపంట వేయని రైతులు ప్రత్యామ్నాయంగా మినుము, కంది, పెసర సాగుచేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా రైతులకు ఎకరాకు పది చొప్పున లింగాకర్షక బుట్టలను పంపిణీ చేశారు.

న్యూస్‌క్లిక్‌పై కేసులకు ప్రెస్‌క్లబ్ నిరసన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ 'న్యూస్ క్లిక్'పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని నరసరావుపేట ప్రెస్‌క్లబ్ ఖండించింది. ఈ మేరకు విలేకర్లు పట్టణంలో గురువారం నిరసన ప్రదర్శన చేశారు. ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఆర్‌డిఒ ఎం.శేషిరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమానికి పి.బుజ్జిబాబు అధ్యక్షత వహించగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రమణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ ఫెడరేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు బి.ఎన్ ప్రసాద్ మాట్లాడారు. ప్రభుత్వానికి నచ్చని వార్తలను వేస్తున్నందుకు ప్రబీర్ పుర్కాయస్థ నేతత్వంలో నడుస్తున్న న్యూస్‌క్లిక్‌పై ఉపా చట్టం కింద కేసులు పెట్టడం



కుట్రపూరితమనిమన్నారు. మోడీ నిరంకుశ విధానాలు, మీడియాపై దాడులతో దేశం ఇప్పటికే దేశంలో ప్రపంచ పత్రికా స్వాతంత్ర్యంలో అట్టడుగు స్థాయికి చేరిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.జగన్మోహన్‌రెడ్డి, ఎస్.లక్ష్మయ్య, బి.శివ, ఎన్.సుధీర్‌బాబు జి.శ్రీనివాసరెడ్డి, ఎన్.కృష్ణ, జి.ప్రేమసాగర్, సాంబశివరావు, శ్రీనివాస్, ఆలీ, శ్రీనివాస్, కె.రమేష్ పాల్గొన్నారు.

కలవర పెడుతున్న ఊబకాయం - జంక్ ఫుడ్ ప్రభావం

- **ఆహార అలవాట్లు మార్చుకుని వ్యాయామం చేస్తే ఆరోగ్యం**
- **కృష్ణవేణి మహిళా ఇంజినీరింగ్ కాలేజీ సదస్సులో డాక్టర్ కొండారెడ్డి త్రివేణి**

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మితిమీరిన ఆహారపు అలవాట్లతో ఊబకాయం వస్తుందని, దీని వల్ల అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని ఏషియన్ హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ కొండారెడ్డి త్రివేణి అన్నారు. 2030 నాటికి ప్రతి 10 మందిలో ఐదుగురు ఊబకాయం సమస్యతో బాధపడతారని సర్వేల ద్వారా చేసిందని చెప్పారు. ఒబెసిటీ, గైనకాలజీ సమస్యలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నరసరావుపేట మండలంలోని కేసనపల్లి పరిధిలోగల కృష్ణవేణి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ త్రివేణి మాట్లాడుతూ ఆరోగ్యంలో పండ్లు, కూరగాయలు, ఫైబర్ ఉన్న పదార్థాలు తీసుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల శరీరంలో అవసరానికి మించి కొవ్వు చేరి ఊబకాయం పెరుగుతుందన్నారు. సరైన వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం, ధూమ, మద్యపానం ఒత్తిళ్లు తదితర కారణాలతోపాటు వారసత్వంగానూ ఊబకాయం భారిన పడే అవకాశం ఉందని వివరించారు. ఊబకాయం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, నిద్రలో ఊపిరి తీసుకోలేక గురక పెట్టడం, కీళ్లకు సంబంధించిన వ్యాధులు, కొన్ని రకాల కేన్సర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. శరీరంలో అధిక కొవ్వు చివరికి గుండెపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం చేయాలని, చెమట పట్టేలా నడక, పరుగు ద్వారా కొవ్వును కరిగించుకోవచ్చని చెప్పారు. జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వలన స్త్రీలలో గైనిక్ సమస్యలు ఏర్పడతాయని, పిల్లలనూ వీటికి దూరంగా ఉంచాలని అన్నారు. బర్గర్, పిజ్జా, కేకులు, నూడిల్స్, చిప్స్, తీపి


డాక్టర్ త్రివేణికి మొక్కను ఇస్తున్న కాలేజీ డైరెక్టర్ దరువూరి శ్రావ్య, పక్కన ఎం.రామశేషగిరిరావు

ఉండలు, పంచదార ఉండలు, కార్బోనేటెడ్ డ్రింక్స్, రెడీమేడ్ శీతల పానీయాలు, మసాలా, చాట్, పకోడీ, బజ్జి వెన్నతో కూడిన కేక్, చాక్లెట్ వంటివి తినకపోవడం మంచిదన్నారు. ఆహారపు అలవాట్లను మార్చుకుని మానసిక ఒత్తిడిని జయిస్తే చాలా రోగాలు రాకుండా చూసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.రామారావు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. తొలుత కాలేజీకి వచ్చిన డాక్టర్ త్రివేణికి కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య, సెక్రటరీ - కరస్పాండెంట్ ఎం.రామశేషగిరిరావు మొక్కను బహూకరించి ఆహ్వానించారు. కార్యక్రమం అనంతరం సత్కరించారు.

కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరాభివృద్ధిలో కాంట్రాక్టర్లు ప్రధాన పాత్ర పోషించాలని, వారి సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం కమిషనర్ చాంబర్‌లో ది గుంటూరు నగరపాలక సంస్థ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ గత 10 రోజుల క్రితం జిఎంసి నుండి కాంట్రాక్టర్ల వారీగా చెల్లించిన రూ.9.5 కోట్ల వివరాలను తెలియ చేశారు. అలాగే బిల్స్ ప్రాసెస్, చెల్లింపు, నూతన ఎస్ఎస్ఆర్ రేట్లు అమలు, సీనరేజ్ చార్జీలు, లే అవుట్స్‌లో అభివృద్ధి పనులు, గతంలో అకౌంట్స్ విభాగంలో జరిగిన అవకతవకలపై పేమెంట్ రావాల్సిన కాంట్రాక్టర్లకు చెల్లించాలని కాంట్రాక్టర్లు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొందరు కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపుపై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మధ్య అపోహలు వచ్చేలా వ్యవహరిస్తు న్నారని, ఇది సరికాదన్నారు. నగరాభివృద్ధిలో మేయర్, కమిషనర్ రెండు కళ్ళు వంటి వారని, తమ సమస్యలపై ఎవ్వరికీ తెలిపినా ఉమ్మడిగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కమిషనర్ లాగిన్‌లో పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడం జరిగిందని, పనులు పూర్తి అయిన వెంటనే ఆయా స్టేజిల్లో ఎంబుక్ రికార్డ్, ఏఈ నుండి ఎస్ఈ వరకు బిల్స్ ఫార్వార్డ్ వేగంగా జరిగేలా ఇంజినీరింగ్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. నూతన ఎస్ఎస్ఆర్ రేట్లను కౌన్సిల్ ఆమోదం పిదప అమలు చేస్తామన్నారు. గతంలో అకౌంట్స్ విభాగంలో జరిగిన అవినీతి వలన పేమెంట్ పెండింగ్ లో ఉన్న వారికి చెల్లించడానికి ప్రభుత్వానికి లేఖ రాస్తామని, జగనన్న లేఅవుట్స్‌లో అభివద్ధి పనులు చేసిన వాటి బిల్లుల చెల్లింపుకు హౌసింగ్ ఎండితో మాట్లాడి త్వరలో చెల్లించేలా కషి చేస్తామన్నారు. సమావేశంలో ఈ.ఈ. సుందర్రామి ెండ్డి, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండా రమేష్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున కమిషనర్ కీర్తి చేకూరి

ఓటర్ల జాబితాపై సమీక్ష

గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజక వర్గాల్లో ఒకే కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా ఓటర్ల జాబితాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూపర్వైజర్లు, బిఎల్ఓలను నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం కమిషనర్ చాంబర్‌లో ఏఈఆర్ఓలు, సూపర్వైజరి అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సూపరిండెంట్లు సాంబశివరావు, ప్రసాద్ పాల్గొన్నారు.


నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

భవన నిర్మాణంలో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో బహుళ అంతస్తు నిర్మాణదారులు జిఎంసి ఆమోదిత ప్లాన్ మేరకే నిర్మాణాలు చేపట్టాలని, నిబందనలు పాటించని భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయబోమని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ బందావన్ గార్డెన్స్‌లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్న భవనాలను, పట్టాభిపురం, స్తంభాలగరువు, కన్నావారితోట తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిబందనల మేరకే బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు చేపట్టాలని, ఉల్లంఘిస్తే చేస్తే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ర్యాంప్‌లు రోడ్డు మీదకు రాకుండా చూడాలని, ఎల్‌టిపిలు నూతనంగా బహుళ అంతస్తు భవనాల అనుమతుల కోసం ఆన్‌లైన్ ద్వారా డి.పి.ఎం.ఎస్.లో తప్పనిసరిగా నిర్దేశిత ధ్రువపత్రాలు, నిబందనలకు అనుగుణంగా దరఖాస్తు చేయాలని, లేకుంటే తదుపరి అనుమతుల జారీ నిలిపివేయడం జరుగుతుందన్నారు. మాస్టర్‌ప్లాన్ ఎలైన్‌మెంట్ కానీ, మాస్టర్ ప్లాన్‌లో చేసిన భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సీ అనుమతులు ఇవ్వబడవన్నారు. సెట్ బ్యాక్ పోర్షన్, గ్రీనరీ, రెయిన్ వాటర్ హార్వెస్ట్ పిట్‌లు తదితర నిబంధలు పాటించాలని స్పష్టం చేశారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పరిశీలించారు. పర్యటనలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, అసిస్టెంట్ సిటి ప్లానర్ అజయ్ కుమార్, టిపిఎస్ రిజ్వాన, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

బండి శ్రీనివాసరావుకు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు

జెడ్పీలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఎంపిడిఒగా ఒంగోలు బదిలీ అయిన పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావుకు సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక జెడ్పీలోని సమావేశ మందిరంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు పూర్ణచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీ సిఇఒ జె.మోహనరావు, వైసిపి తాడికొండ నియోజక వర్గ ఇన్‌చార్జి కత్తెర సురేష్‌కుమార్ తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ బండి శ్రీనివాసరావు మృధు స్వభావి అని, జెడ్పీ అభివృద్ధిలో ఎంతో మంచి సలహాలు ఇస్తూ తన వంతు కృషి చేశారన్నారు. ఉద్యోగులు అందరికీ పెద్ద దిక్కుగా ఉన్నారన్నారు. చంద్రశేఖర్ెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత జీవితాన్ని కూడా త్యాగం చేసి, ఉద్యోగ సంఘ నాయకులుగా పనిచేయటం కత్తిమీద సాము వంటిదన్నారు. గత 39 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో పనిచేసిన బండి శ్రీనివాసరావు అందరి అభిమానాన్ని పొందారన్నారు. పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ఉంటామన్నారు. ఇతర అధికారులు, ఉద్యోగులు మాటాడుతూ బండి శ్రీనివాసరావు కృషిని కొనియాడారు. బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన ఇంతకాలం సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూచిపూడి మోహనరావు, జెడ్పీ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


బండి శ్రీనివాసరావును సన్మానిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, ప్రభుత్వ సలహాదారు, తదితరులు

నిందితులను కఠినంగా శిక్షించాలని ర్యాలీ

ప్రజాశక్తి - గుంటూరు సిటి :యావత్ దేశం నేవ్వెర పోయేలా బాలిక భవ్య శ్రీ పై జరిగిన అత్యాచార హత్య ఘటనలో అతి పాశవికంగా ప్రవర్తించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ఎఐఎం జోనల్ ఇంఛార్జి నళిని మోహన్, బిసి నేత పల్లపు శివ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నగరాలు లోని వైఎస్ఆర్ విగ్రహం దగ్గర నుంచి వెళంగిని నగర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నళిని మోహన్ మాట్లాడుతూ చట్టాలను కఠిన తరం చేసి నిందితులకు ఉరిశిక్ష పడేలా చేయాలని, భవ్య కుటుంభానికి న్యాయం చేయాలని కోరారు. రోజులు గడుస్తున్నయే తప్ప భవ్య కుటుంభానికి న్యాయం జరగ లేదని, న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ర్యాలీలో పల్లపు శివ,పల్లపు బ్రహ్మం, దేవెళ్ళ శివ, వేముల చలపతి రావు, ఒర్చు గోపాలరావు, శ్రీను బాబు, ఒర్చు తిరుపతమ్మ, పాల్గొన్నారు.



ఘనంగా కాట్రగడ్డ లక్ష్మీనరసింహారావు సంస్మరణ సభ

పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - గుంటూరు సిటీ : కాట్రగడ్డ ఫౌండేషన్ మాజీ చైర్మన్ కాట్రగడ్డ లక్ష్మీ నరసింహారావు సంస్మరణ సభను దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలో గురువారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొని కాట్రగడ్డ ఫౌండేషన్ ద్వారా లక్ష్మీ నరసింహ రావు అందించిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు, మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు దశాబ్దాల క్రితమే సాంకేతిక విప్లవాన్ని వ్యాప్తి చేయడంలో లక్ష్మీనరసింహారావు పాత్ర కీలకమని, చిలువూరు గ్రామాన్ని రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్ గా రూపొందించి సాంకేతిక విప్లవాన్ని విస్తృత తపరిచారన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో జన్మభూమి స్ఫూర్తితో రహదారులు నిర్మించడం, సోలార్ లైట్లు పంచి బాలిక విద్య పెంపొందించేందుకు అవసరమైన తోడ్పాటు అందించడ, యోగాతో ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు అవసరమయ్యే అవగాహన శిక్షణ శిబిరాలు నిర్వహించి లక్ష్మీనరసింహారావు తన సేవాభావాన్ని అద్భుతంగా చాటుకున్నార న్నారు. కార్యక్రమంలో మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర, గ్రామ సర్పంచి చిలువూరు మాణిక్యమ్మ, సిపిఐ నేత ముప్పాళ్ళ నాగేశ్వరరావు, మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, బాల్య మిత్రులు మండవ వెంకట రామయ్య, విశ్రాంత మున్సిపల్ కమిషనర్ దేవినేని కరుణ చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రులు, తదితరులు


నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో అతిథులు, కళాశాల సిబ్బంది

సిద్ధార్థ ఐటిఐ కళాశాల స్నాతకోత్సవం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక ఐతానగర్ లోని సిద్ధార్థ ఐటిఐ కళాశాల స్నాతకోత్సవం గురువారం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ఆవుల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన వేడుకలలో చినరావూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రావి చిన్న వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 2023లో కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు ఐటిఐ విద్యార్థులకు మెండుగా ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కన్వీనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


విద్యార్థులతో నృత్యం చేస్తున్న చిత్రం యూనిట్

వివిఐటిలో మ్యాడ్ చిత్రం యూనిట్ సందడి

ప్రజాశక్తి- పెదకాకాని రూరల్

వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నంబూరులో గురువారం 'మ్యాడ్' చిత్రం యూనిట్ సందడి చేసింది. యువ నటీనటులు నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, గౌరి ప్రియారెడ్డి, అనంతికా, గోపిక ఉద్యాన్ ప్రధాన పాత్రల్లో నటించిన శంకర్ దర్శకత్వంలో తెరకెక్కింది. చిత్రం ఈనెల ఆరున విడుదల కానున్న నేపథ్యంలో ప్రచారం నిమిత్తం చిత్రం యూనిట్ కళాశాలకు వచ్చింది. విద్యార్థులతో సెల్ఫీలు దిగి, నృత్యం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేద సీడ్స్‌కు ఐఎస్‌ఒ సర్టిఫికెట్

ప్రజాశక్తి-గుంటూరు

క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్ (క్యూఎంఎస్-నాణ్యవంతమైన నిర్వహణ) విభాగంలో వేద సీడ్స్‌కు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ ద్వారా ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ లభించిందని ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. నాణ్యమైన యాజమాన్య పద్ధతులతో అత్యుత్తమమైన మేలుజాతి విత్తనాలు అందిస్తున్న వేద సీడ్స్ ఈ సర్టిఫికేట్ పొందడం, రైతులు తమపై పెట్టుకున్న నమ్మకానికి ప్రతిరూపాలే ఈ ఐఎస్ఓ 9001: 2015 సర్టిఫికేట్ అని పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ సీడ్ కంపెనీగా తమకు వచ్చిన అవార్డులని తెలిపారు.

బిజెపి రాష్ట్ర కార్యనిర్వాహక వృత్తి నిపుణుల

కమిటీ సభ్యునిగా తులసి రామచంద్రప్రభు

ప్రజాశక్తి-గుంటూరు


బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక వృత్తి నిపుణుల కమిటీ సభ్యులుగా తులసి రామచంద్రప్రభు నియమితు లయ్యారు. గురువారం ఆయన బిజెపి నాయకులు తులసి యోగీష్‌తో కలసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిని విజయవాడలోని ఆపార్టీ కార్యాలయంలో కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్న అధిక మద్యపానంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, గుంటూరు జిల్లాలో రాజకీయ కార్యకలాపాలకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. మద్యపానం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటు యువతలో మద్య వినియోగాన్ని తగ్గించే మార్గాలపై చర్చించారు. యువతలో మద్య వినియోగాన్ని తగ్గించడానికి బిజెపి, ఇతర వర్గాలతో కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని ప్రభు వివరించారు.


పురంధేశ్వరికి బొకే అందచేస్తున రామచంద్రప్రభు, యోగీష్

తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఆహారానికి 'ఆహా'

ప్రజాశక్తి-మాచర్ల

తక్కువ ఖర్చుతో పేదల ఆకలిని తీర్చేందుకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఆహా క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, కమిషనర్ ఇవి రమణబాబు అన్నారు. స్థానిక కూరగాయల మార్కెట్ దగ్గర గురువారం సాయంత్రం ఆహా క్యాంటీన్‌ను చిన ఏసోబు, ఇవి రమణబాబు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాచర్ల టౌన్‌కు వివిధ గ్రామాల నుండి ప్రజలు తమ అవసరాల కోరకు పెద్ద సంఖ్యలో వస్తుంటారని, వారు ఆకలితో ఇబ్బంది పడకుండా ఉండేందుకు మెప్మా సహకారంతో ఆహా క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్వాక్రా గ్రూప్ సభ్యులు తమ ఇళ్ళ వద్ద పులిహోర, పెరుగు అన్నం, రైసు, కర్రీలు తయారు చేసుకోని తక్కువ ధరకు నాణ్యమైన ఆహారంగా అందిస్తారని వివరించారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు క్యాంటీన్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ క్యాంటీన్ సేవలను సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార్య క్రమంలో మెప్మా, డ్వాక్రా ప్రతినిధులు సుబ్బారావు, అంజిలి పాల్గొన్నారు.



ఆహా క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, కమిషనర్ ఇవి రమణబాబు



ఉప్పలపాడు సర్పంచ్‌గా గోవిందయ్య

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఉప్పలపాడు సర్పంచ్‌గా మొగిలి గోవిందయ్య ను గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, యువనేత పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక క్రిష్ణవేణి జూనియర్ కాలేజి ఆవరణలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా గురువారం సాయంత్రం జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ వెంకట రామయ్య మాట్లాడుతూ భావి, భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సమాజంలో ప్రత్యేక స్థానాన్ని కల్గి ఉంటారని తెలిపారు. సదరు స్థానాన్ని నిలుపుకునేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉం దన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కేళం ఆదినారా యణ, చిక్కాల శ్రీనివాసరావు, భీమా వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి టిడిపి సాయం

ప్రజాశక్తి-బెల్లంకొండ

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మండలంలోని నాగిరెడ్డిపాలెంకు చెందిన బద్దూరి కౌసల్యమ్మ (68) కుటుంబసభ్యులను పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఫోన్ ద్వారా పరామర్శించారు. తన సానుభూతి తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం తన వంతు సాయంగా ఇచ్చిన రూ. 5,000ను గ్రామ నాయకులు మృతురాలి కుటుం బానికి అందించారు. కౌసల్యమ్మ మృతదేహానికి నివాళులర్పించిన వారిలో మండల కోర్ కమిటీ సభ్యులు వి.సీతారామిరెడ్డి, గ్రామ టిడిపి అధ్యక్షులు బి.వీరారెడ్డి, బుల్లోడు, వెంకటరెడ్డి కిచ్చారెడ్డి,సుబ్బారెడ్డి,బోరింగ్ శీను, బి.గోవిందరెడ్డి, వి.శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి ఉన్నారు.



అప్పిరెడ్డిని అభినందిస్తున్న ప్రజా ప్రతినిధులు

లేళ్ల అప్పిరెడ్డికి పుట్టినరజు వేడుకలు


ప్రజాశక్తి-గుంటూరు

శాసన మండలి విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని పలువురు ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ మేరకు గురువారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో లేళ్ల అప్పిరెడ్డిని కలిసి పూలదండలు, బొకేలు అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అప్పిరెడ్డిని అభినందించిన వారిలో జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యేలు మద్దాలి గిరిధర్, ముస్తఫా, జిడిసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

నిషేధిత జాబితా నుంచి ఆ భూములు తొలగింపు

ప్రజాశక్తి -అమరావతి

వైఎస్సార్ పల్నాడు కరువు నివారణ ప్రాజెక్ట్ కోసం అమరావతి మండలంలోని కొన్ని గ్రామాల్లో భూము లను తీసుకునే నిమిత్తం నిషేదిత జాబితాలో ఉంచిన వాటిని ఆ జాబితా నుండి తొలగిస్తున్నట్లు తహాశీల్దార్ జె.విజయశ్రీ తెలిపారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆర్.సి. నెం. 2748/2018-జి18 ద్వారా ఆదేశాలు జారి చేశారని చెప్పారు. ఈ విషయాన్ని గురువారం విలేకరులకు తెలిపారు. కరువు నివారణ ప్రాజెక్ట్ కోసం భూములను తీసుకునే నిమిత్తం నిషేధిత జాబితాలో ఉంచిన కొన్ని గ్రామాల్లో వైకుంఠపురం, అమరావతి, అత్తలూరు, ధరణి కోట, దిడుగు, లింగాపురం,మునుగోడు, పెదమద్దూరు ఉన్నాయని, వీటిలో ఉన్న సర్వే నెంబర్లు నిషేదిత జాబిత నుండి తొలగిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని సంబంధిత గ్రామాల్లోని ఆయా భూములను నిరభ్యంతరముగా ఎటువంటి షరతులు లేకుం డా రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా క్రయవిక్రయాలు జరుపు కోవచ్చని అన్నారు. ఈ విషయమై ఏవైనా సందేహాలు ఉంటే తహాశీల్దార్‌ని సంప్రదించాలని అన్నారు. సంబం ధిత సబ్-రిజిస్ట్రార్లు కలెక్టర్ ఆదేశాలను పాటించాలని అన్నారు.



అబ్బూరులో పర్యటిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి చేయాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాజకీయాలకు అతీతంగా, నాయకులు విభేదాలను విస్మరించి గ్రామాభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలంలోని అబ్బూరులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గత పాలనకు ఈ ప్రభుత్వ పాలనకు బేరీజు వేసుకొని పారదర్శకమైన సంక్షేమాభివృద్ధి అందించిన సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. గత నాలుగేళ్లుగా అందిస్తున్న ఆదర్శవంతమైన పరిపాలన స్ఫూర్తితోనే ధైర్యంగా ప్రజల వద్దకు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, సర్పంచ్ గొలదారి అన్నపూర్ణమ్మ,, ఎంపీటీసీ మానుకొండ అలేఖ్య పాల్గొన్నారు.

సిసి రహదారి ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక సాగర్ రింగ్ రోడ్డు సెంటర్ నుండి కెసిపి కాలనీ వరకు సిమెంట్ రహదారి పనులకు గురువారం ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి భూమి పూజ గావించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కోటి రూపాయల వ్యయంతో నిర్మించే ఈ రహదారి వలన పలు పాఠశాలలు, కాలనీలకు రాకపోకలు సాగించే వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మున్సిపల్ కమీషనర్ ఇవి రమణబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, ఎం శ్రీనివాసశర్మ,



ట్రస్ట్ బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, కంభంపాటి అనిల్‌కుమార్, పోలూరి శ్రీనివాసరావు, కౌన్సిలర్ సంతోష్, వేముల కల్యాణి, కెసిపి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆర్యోగమే లక్ష్యం

ప్రజాశక్తి-మాచర్ల

ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రూపొందించిన కార్యక్రమమే జగనన్న ఆరోగ్య సురక్ష అని ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి తెలిపారు. స్థానిక గౌడ కాలనీ పిహెచ్‌సిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమ కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. విద్య, వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, కమీషనర్ ఇవి రమణబాబు, వైస్ చైర్మన్ పి. నరసింహారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయ రఘు రామిరెడ్డి, తురకా కిషోర్, డాక్టర్లు లక్ష్మీప్రసన్న, ఎ అరుణ కుమార్, కెపి చారి, బాలనాయక్, టి లావణ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం మాచర్ల మండలంలోని కంభంపాడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మాచర్ల మండల పరిషత్ అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు సందర్శించారు. ప్రతి పేదవాడికి వైద్యం అందేలా చూడాలని అన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ స్టాల్‌ను పరిశీలించారు.కార్యక్రమంలో ఎం.పి.డి.ఒ సరోజినిదేవి, ఇఒపిఆర్ అండ్ ఆర్‌డి



కోటేశ్వరరావు, వైద్యులు వెస్లీ, రేవతి ప్రదీప్ సర్పంచ్ యశోదమ్మ ,గ్రామ పెద్దలు అరికట్ల చంద్రశేఖర్ రెడ్డి,ఫ్రాన్సిస్ ,పంచాయితి కార్యదర్శి బిట్టు వెంకటేశ్వర్లు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొన్నారు.



8న ఛలో ఢిల్లీ జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నూతన జాతీయ విద్యా విధానం -2020 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విప్లవ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 8న నిర్వ హించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక అరండల్‌పేటలోని మాదాల నారాయణ స్వామి భవనంలో ఛలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించారు. పిడిఎస్‌యు నాయకులు క్రాంతి, సాగర్, అఖిల్, రూపస్, ప్రజ్ఞ కుమార్, నాని పాల్గొన్నారు.



టిడిపి అభిమాని నారాయణను పరామర్శిస్తున్న జివి ఆంజనేయులు

టిడిపి అభిమానిపై దాడి దుర్మార్గం

ప్రజాశక్తి - వినుకొండ

నంద్యాల నుండి రాజమహేంద్రవరం వరకు పాదయాత్రగా వెళుతున్న తెలుగుదేశం పార్టీ వీరాభిమాని కార్యకర్త చింతల నారా యణపై విఠంరాజుపల్లి వద్ద వైసిపి గుండాలు దాడి చేసి గాయపర చడం అమానుషమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు విమర్శించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నారాయణను ఆయన పరామర్శించి, దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 'బాబుతో నేను సైతం' బ్యానర్‌ను చేత పూని పాదయాత్రగా వెళుతున్న తనను విఠంరాజు పల్లి వద్ద నలుగురు దుండగులు రెండు బైకులు పై వచ్చి అడు కున్నారని, దుర్భాషలాడుతూ దాడి చేసి గాయ పరిచారని బాధితుడు నారాయణ తెలిపారు. జీవి ఆంజనేయులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ ఆయన సతీమణి భువనేశ్వరికి సంఘీభావంగా తెలిపేందుకు పాదయాత్రగా వెళుతున్న నారాయణపై దాడి చేసిన రౌడీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రోగులందరికీ వైద్య చికిత్సలు అందించాలి

ప్రజాశక్తి-తాడికొండ

ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా తాడికొండ మండలం రావెలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు .వైద్య శిబిరంలో రోగులకు నిర్వహిస్తున్న బిపి, షుగర్ పరీక్షల స్టాల్ ను పరిశీలించారు. వైద్య శిబిరంలో స్త్రీలకు ,పురుషులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించారు. ఈ వైద్య శిబిరంలో చికిత్స అందిస్తున్న డాక్టర్లు, ప్రత్యేక వైద్య నిపుణుల వివరాలను, రోగుల కంటి సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన కంటి పరీక్షలు చేసి వారికి చికిత్స, మం దులు అందించాలన్నారు. అలాగే, కళ్ళజోళ్ళు అవసరమైన వారిని గుర్తించి వాటిని అందించాలని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులందరికి పూర్తి స్థాయిలో వైద్య చికిత్సలు అందించే వరకు వైద్య సిబ్బందితో పాటు ఇతర వైద్య సహాయకులు అందరూ శిబిరంలో తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఇంటింటికి సర్వే నిర్వహించేటప్పుడు అందుబాటులో లేనివారు నేరుగా వైద్య శిబిరానికి వస్తే వారి పేరుని కూడా కొత్తగా నమోదు చేసుకొని, అవసరమైన వైద్య చికిత్సతో పాటు మందులు ఉచితంగా అందించాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, డ్రాప్ ఔట్లపై ఆరా తీశారు. మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్నత పాఠశాలలో 481 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు తెలుపుతూ వారిలో 350 మంది విద్యార్థులు 72 శాతం మాత్రమే మధ్యాహ్న భోజనాన్ని స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో సరాసరి 90 శాతం మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని తీసుకుంటున్నారని, ఈ ఉన్నత పాఠశాలలో 70 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఎందుకు తీసుకుంటున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు బలవర్ధకమైన ఫర్టిఫైడ్ రైస్ తో భోజనం అందిస్తున్న విషయాన్ని విద్యార్థుల తల్లి తండ్రులకు వివరించాలని కలెక్టర్ చెప్పారు. దసరా పం డుగ సెలవుల అనంతరం వంద శాతం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయ రాలును ఆదేశించారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రావణ బాబు, మండల ప్రత్యేక అధికారి సుధాకర్, తహశీల్దార్ ఫణీంద్రబాబు, ఎంపిడిఓ దీప్తి, విఆర్ఓ బ్రహ్మయ్య, సర్పంచ్ శైలజ పాల్గొన్నారు.



రావెలలోని ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - కాకుమాను

మండలం పరిధిలోని అప్పాపురంలో కాకుమాను మండల జడ్పిటిసి నిజంపట్నం గుల్జార్ బేగం ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం నిర్వహించారు. గుల్జార్ బేగం మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యవంతంగా ఉండాలని, ప్రతివారికి ఉచిత వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ఆరోగ్య సురక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్. శ్రీనివాస్, ఎంఆర్ఓ ప్రసాదరావు , వైస్ ఎంపిపి కపిల్ దేవ్, వైసిపి నాయకులు ఎన్. సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక ఐతానగర్ పొట్టి శ్రీరాములు పార్కులోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో గంగానమ్మపేట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ వి.మోనికా కుమార్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. 1,2,3,40 నుంచి 47 వార్డు సచివాలయాలకు సంబంధించి నిర్వహించిన శిబిరంలో ఓపి వివరాలను వైద్యులు వెల్లడించారు.

బిపి 405, షుగర్, హెచ్‌బి టెస్ట్ 293, ఇసిజి 26, మలేరియా టెస్ట్ 6, జనరల్ ఓపి 202, ఆప్తాలమిక్ ఒపి 126 మందిగా నమోదైనట్లు చెప్పారు. ఈ నెల 9 వరకు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఎం.జస్వంతరావు కోరారు. శిబిరాన్ని జిల్లా మలేరియా అధికారి టి.మురళీకృష్ణ, ఎంహెచ్‌ఓ డాక్టర్ కె.హెలెన్ నిర్మల పరిశీలించారు.



ఎఎన్‌యును సందర్శించిన ఏలూరు ఎంపి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్న క్రీడా సౌకర్యాలను పరిశీలించేందుకు గురువారం ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్ యూనివర్సిటీకి వచ్చారు. ఈ సందర్భంగా క్రీడా శాఖ అధ్యాపకులతో కలిసి విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఉన్న క్రీడా వసతులు, క్రీడా సౌకర్యాల గురించి చర్చించారు. విభాగం అధ్యాపకులు డాక్టర్ డి. సూర్యనారాయణ, డాక్టర్ రామ్మోహన్ రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిద్దయ్య, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఉదయ కుమార్ తదితరులు ఉన్నారు.



కంటి పరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక ప్రకాశం రోడ్డులోని ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల్లో పట్టణానికి చెందిన మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెల్త్ హాస్పిటల్ సహకారంతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఆయన కూడా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయోబేధం లేకుండా దృష్టిదోషాలు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మానవత సంస్థ సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. శిబిరంలో కంటి పరీక్షలతో పాటు, షుగర్, బిపి పరీక్షలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ కె.రాంచంద్ పాల్గొన్నారు.

ఉండవల్లిలో ట్రాఫిక్ కష్టాలు



ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి సెంటర్‌లో పలు షాపులకు పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్ పైనే వాహనాలను ఉంచుతున్నారు. దీంతో, వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. సాయంత్రం 5 గంటల నుంచి వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఉన్నప్పటికి ప్రయోజనం లేకుండా పోయిం దనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉండ వల్లిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

లోకేష్‌ను కలిసిన మన్నవ మోహన్ కృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు సిటి

గన్నవరం విమానాశ్రయంలో నారా లోకేష్‌ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్య దర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహనకృష్ణ కలిశారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై లోకేశ్ కలిసిన ఆయన సంఘీ భావం తెలిపారు. తెలుగు ప్రజలు అక్రమ అరెస్టుని జీర్ణించుకోలేకపోతున్నారని, రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు పాలన కోసం ఎదురుచూస్తున్నారని లోకేష్‌కు ఆయన తెలిపారు. ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికంగా ఉందని ప్రశ్నించిన వారిని భయపెట్టేందుకే పోలీసులను ప్రభుత్వం ఉపయోగిస్తోందని విమర్శించారు.

'కార్మికోద్యమం-సవాళ్లు'పై నేడు సదస్సు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం పర్సా సత్యనారాయణ జయంత్యు త్సవాలను పుర స్కరించుకుని 'కార్మికోద్యమం-సవాళ్లు' అనే అంశంపై సిఐటయు తెనాలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వ హిస్తున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు కె.బాబుప్రసాద్ గురువారం తెలిపారు.

విశ్వరూప మహాపాదయాత్రను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి జాతీయ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టబద్ధత కోసం ఈ నెల 7 నుండి నవంబర్ 7 వరకు తలపెట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఎం ఆర్‌పిఎస్ నాయకులు కోరారు.

గురువారం ప్రత్తిపాడు నియో జకవర్గ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద మాదిగల విశ్వరూప మహా పాద యాత్ర పోస్టర్లను ఎంఅర్పిఎస్ నాయకులు సుద్దపల్లి వేణు మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ముఖ్యఅతిథులుగా విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.కిరణ్ మాదిగ,ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ప్రత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్ టి. యేసు పాదం మాదిగ మాట్లాడుతూ అలం పూర్ నుండి హైదరాబాద్ వరకు తలపెట్టిన విశ్వరూప మహా పాదయాత్రను ప్రత్తిపాడు నియోజకవర్గ, గుంటూరు జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు డి.సాంబయ్య మాదిగ, కె. అంకయ్య మాదిగ , ఎంఎస్‌పి సీనియర్ నాయకులు వై.ప్రభాకర్ మాదిగ, పి. దేవదానం మాదిగ, కె. రమేష్ మాదిగ, కె.అంకమ్మ రావు మాదిగ, మంద బాబు మాదిగ, పి.సురేష్ మాదిగ పాల్గొన్నారు.



మహా పాదయాత్ర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు



బాలల పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి

విజయవాడ నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో తాడేపల్లి పట్టణంలోని నులకపేట వద్ద ఎపి గిడ్డంగుల సంస్థ ముఠా కార్మికులకు గురువారం బాలల పరిరక్షణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ శేఖర్‌బాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాలలను రక్షించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. 18 సంవత్సరాలు లోపు వయసు గల ప్రతిఒక్కరికి రక్షణగా నిలవాలన్నారు. కొట్టడం, తిట్టడం మాని వారి అభిప్రాయాలను, మాటలను విలువిచ్చి గౌరవించాలని కోరారు. బాలల పట్ల లైగింగ వేధింపులు లాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా మంచి సమాజం నిర్మించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జోనల్ కోఆర్డినేటర్ డి.రమేష్, ముఠా మేస్త్రి ఎం.చెన్నయ్య పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-కాకుమాను

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈరోజు కాకుమాను మండల పరిధిలోని కాకుమాను నన్నపనేని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ను ఎస్టీయూ కాకుమాను మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ టి యు గుంటూరు జిల్లా పూర్వాధ్యక్షులు గేరా మోహనరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి కెఎఫ్ కెనడి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎస్టీయూ కాకుమాను మండలం శాఖ ఆధ్వర్యంలో శాలువాలు, జ్ఞాపికలు, పూలదండల తో ఘనంగా సన్మానించారు.

పొలం కాజెయ్యాలనుకుని జైలుపాలు

ప్రజాశక్తి-గుంటూరు సిటి

నకిలీ డాక్యుమెంట్లతో పొలం కాజెయ్యాలనుకుని కటకటాల పాలైన ఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నల్లపాడు సి.ఐ బత్తుల శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని భారత్ పేటకు చెందిన పప్పుల ఇజ్రాయిల్ కు సర్వే నెంబర్ 6/1లో తన తండ్రి జోసెఫ్ నుండి వారసత్వంగా వచ్చిన సుమారు 4 ఎకరాల 93 సెంట్లు భూమి ఉంది. ఆ భూమిని తనతో పాటు తన కుటుంబ సభ్యులు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆ పొలానికి సంబంధించిన రికార్డులు, డాక్యుమెంట్లు పక్కాగా ఉన్నాయన్నారు. ఈ క్రమంలో ఈ భూమిని కాజేయాలనే దురుద్దేశంతో అదే ప్రాంతానికి చెందిన బోడపాటి రాంబాబు, నండూరి దేవయ్య మరి కొంతమందితో కలసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. పొలం తమదేనంటూ ఇజ్రాయిల్‌తో గొడవకు దిగారు. ఇజ్రాయిల్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన నల్లపాడు సిఐ విచారణ జరిపారు. రాంబాబు వద్ద ఉన్న డాక్యుమెంట్లు నకిలీవిగా గుర్తించి అతన్ని గురువారం కోర్టులో హాజరు పరిచారు. మిగిలిన నిందితులు పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు.

విజ్ఞాన్ వర్సిటీకి బెస్ట్ స్టూడెంట్ సపోర్ట్ అవార్డ్

ప్రజాశక్తి-గుంటూరు




ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న విజ్ఞాన్ ప్రతినిధి

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఇంగ్లాండ్‌లోని ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఇంగ్లీష్ అసెస్‌మెంట్ విభాగం నుంచి సౌత్ ఆసియా బెస్ట్ స్టూడెంట్ సపోర్ట్ సెంటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు లభించిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల శ్రీలంక దేశంలోని కొలాంబోలో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఫర్ సెంటర్ లీడర్స్ ఆఫ్ సౌత్ ఆసియా' అనే కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీకి సౌత్ ఆసియా బెస్ట్ స్టూడెంట్ సెంటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందజేసినట్లు వెల్లడించారు. అలాగే 2023లో కేంబ్రిడ్జి సౌత్ ఆసియా బెస్ట్ ప్రాక్టీసెస్ అండ్ సపోర్ట్ ఫర్ టీచర్స్ అండ్ స్టూడెంట్స్ అవార్డ్ లభించిందన్నారు. ఇంగ్లండ్‌లోని ప్రఖ్యాత యూనివర్సిటీ కేంబ్రిడ్జితో విజ్ఞాన్ యూనివర్సిటీకి ఉన్న అవగాహన ఒప్పందం మేరకు కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు ప్రత్యేక కోర్సులు అమలు చేస్తున్నామని తెలిపారు.

వినయంతోనే విద్యకు సార్థకత

భాష్యం మెడీ మైండ్స్ బయో క్విజ్ పోటీల్లో డాక్టర్ జె.విజయలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు



విజేతలకు సర్టిఫికెట్లు అందచేస్తున్న డాక్టర్ విజయలక్ష్మి, రామకృష్ణ

విద్యతోపాటు, వినయం ఉంటేనే ఆ విద్యకు సార్థకత చేకూరుతుందని నేషనల్ హెల్త్ మిషన్ డిప్యూటీ డైరెక్టర్ అండ్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ జె.విజయలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక భాష్యం మెయిన్ క్యాంపస్‌లో భాష్యం మెడీ ఎయిమ్స్ ఆధ్వర్యంలో భాష్యం మెడీ మైండ్స్ బయో క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అభినందన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ భాష్యంలో చదువుకొని, ఉన్నత స్థాయిలో వైద్యులుగా స్థిరపడిన పూర్వ విద్యార్థులు చదువు నేర్పిన విద్యాసంస్థను, గురువులను మరువకుండా ఎంతో ప్రేరణగా నిలుస్తున్నారని అన్నారు. భాష్యం చైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్విజ్ పోటీల ద్వారా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని, తమ జ్ఞానాన్ని విస్తరించుకోవాలని, తద్వారా రాబోయే తరగతుల్లో అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన 8, 9, 10 తరగతుల విద్యార్థులకు రామకృష్ణ, డాక్టర్ విజయలక్ష్మి చేతులమీదుగా సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమంలో భాష్యం మెడెక్స్ ప్రిన్సిపల్ హరిబాబు పాల్గొన్నారు.


అతిథులను సన్మానిస్తున్న ఆచార్య నాగార్జున వర్సిటీ విసి తదితరులు

జియాలజీలో మెండుగా ఉపాధి అవకాశాలు

అడిషినల్ డైరెక్టర్ జనరల్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఇరత రంగాలకంటే జియాలజీ రంగంలో ఉద్యోగాలకు పోటీ చాలా తక్కువ ఉంటుందని, ప్రణాళికా బద్ధంగా దానిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని అడిషినల్ డైరెక్టర్ జనరల్ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఆచార్య నాగార్జున యూనివర్సి టీలో జియాలజీ విభాగాన్ని జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ హైదరాబాద్ హెడ్, అడిషినల్ డైరెక్టర్ జనరల్ సీహెచ్ వెంకటేశ్వరరావు, సీనియర్ జియాలజిస్ట్ రాహుల్ రీమన్, జియాలజిస్ట్ టి మల్లిఖార్జునరావు సందర్శించారు. విసి రాజశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం యూనివర్సిటీ సైన్స్ కళాశాలలోని జియాలజీ విభాగంలో విద్యార్థు లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అడిషినల్ డైరెక్టర్ జనరల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కంటే తక్కువగానే ఈ రంగంలో డిగ్రీ పట్టభద్రులు, నైపుణ్యవంతులు ఉంటున్నారన్నారు. ఓఎస్ జీసీ, కోల్ ఇండియా, ఐఓసీ, జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా బార్క్, ఎంఈసీఎల్, ఐబీఎం, ఎన్ఎండీసీ, సెంట్రల్, స్టేట్ గ్రౌండ్ వాటర్, మైనింగ్ విభాగాలలో జియాలజీ విద్యార్థులకు అనేక ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటితో పాటు పలు ప్రైవేట్ సంస్థలలో కూడా మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే యూపీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు ప్రణాళికా బద్ధంగా సిద్ధం అయితే తప్పకుండా ఉ ద్యోగాలు పొందుతారని తెలిపారు. తాము చదువుతున్న కోర్సుతోపాటు జియాలజీ రంగ అంశాలపై ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా పెంపొందించుకుంటేనే ఈ రంగంలో రాణించగలు గుతారని తెలిపారు. ప్రస్తుతం జియాలజీ రంగ ఉద్యోగాలకు అనేక నోటిఫికేషన్లు విడదలయ్యాయని వాటికి సిద్ధపడి ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయిలో నిలవాలని సూచించారు. జియాలజీ విభాగాధిపతి ఆచార్య పీజే రత్నాకర్ మాట్లాడుతూ జియాలజీ విద్యార్థులకు కోర్సుకు సంబంధించిన బోధనతోపాటు పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో అప్రెంటిషిప్ కూడా ఇప్పిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు ఫీల్డ్ కు సంబంధించిన పరిజ్ఞానాన్ని పొందుతున్నారన్నారు. సీనియర్ జియాలజిస్ట్ రాహుల్ ధీమన్, జియాలజిస్ట్ టి మల్లిఖార్జునరావు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విభాగ అధ్యాపకుడు డాక్టర్ సీహెచ్ ఇజ్రాయేలు, పరిశోధకులు పాల్గొన్నారు.

నగర సుందరీకరణకు చర్యలు

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్


సమీక్షలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నగర సుందరీకరణకు అధికారులు చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పిలుపు నిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ ఇనస్పెక్టర్‌లు, మున్సిపల్ కమిషనర్లు, పుడా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అన్ని మున్సిపల్ కార్యాలయాల పరిధిలో రహదారులు వెంట గోడలకు రెండు వైపులా మంచి చిత్రాలను, అందమైన బొమ్మలతో చిత్రీకరించాలని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అధికారులంతా సమన్వయంతో పనిచేసి నగరాల పరిధిలోని రహదారులను అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. గతంలో తెలిపిన మాదిరిగానే రహదారులను రెండుగా గుర్తించాలని, ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు గుర్తించి, వాటికి ఆర్టిస్టులను పిలిచి, పోటీలను నిర్వహించా లన్నారు. గోడలకు సంబంధించి అధికారులే ముందస్తుగా రంగులను ఒక తరహా వేయిం చాలని సూచించారు. బొమ్మలను, పూలను, మహనీయుల చిత్రపటాలను, జిల్లాకు చెందిన ప్రతిమలను అందులో వేయించాలన్నారు. ప్రతి నగరంలో వారి వారి ప్రతిభా ఆధారంగా ఆర్టిస్టులను ఏర్పాటు చేసుకోవాలని, గోడలకు వేసే పెయింటింగ్స్ అవసరమయ్యే నిధులను దాతల సహకారంతో తీసుకోవాలన్నారు. సమావేశంలో పుడా అధికారులు, 8 మున్సిపాలిటీల కమిషనర్లు, సచివాలయాల సిబ్బంది, శానిటేషన్ నిర్వహణ అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధికారులు పాల్గొన్నారు.

నేటి నుండి డిఆర్ఎం కప్ స్పోర్ట్స్ మీట్


ట్రోఫీలను ప్రదర్శిస్తున్న డిఆర్ఎం, ఇతర అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

నేటి నుండి గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో 'డిఆర్ఎం కప్' స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు డిఆర్ఎం యం.రామకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక పట్టాభిపురంలోని డిఆర్ఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ మీట్ ట్రోఫీలను ప్రదర్శించారు. ఈ స్పోర్ట్స్ మీట్ శుక్రవారం మధ్యా హ్నం 3 గంటలకు నల్లపాడులోని క్రికెట్ మైదానంలో జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామని 7, 8 తేదీల్లో ఈ పోటీలు ఉంటాయన్నారు. అలాగే 14, 15 తేదీల్లో కూడా క్రికెట్ పోటీలు కొనసాగుతాయని తెలిపారు. 15వ తేదీన ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. డివిజన్ పరిధిలోని గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాలతోపాటు, తెలంగాణలోని నల్గొండ, యాదాద్రి జిల్లాల్లోని రైల్వే ఉద్యోగులతోపాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు పాల్గొంటున్నారని తెలిపారు. ఉద్యోగుల నుండి మంచి స్పందన ఉందని, క్రికెట్‌కు 70 టీములు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చెప్పారు. గెలుపొందిన వారికి ట్రోఫీలతోపాటు, నగదు బహుమతి కూడా అందచేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, రైల్వే ఉద్యోగుల్లో స్నేహభావం, సమన్వయం పెంపొందించటానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఏడిఆర్ఎంలు సైమన్, ఆర్.శ్రీనివాస్, సీనియర్ డిసియం దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మంచి పౌరులను అందించాలి

కెవిఆర్, జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతిభా పురస్కారాల ప్రదానంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు


ప్రతిభా పురస్కారాల ప్రదానంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ)

ఉపాధ్యాయ రంగంలో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరు విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. గుంటూరు ప్రధాన కార్యాలయంగా నిర్వహిస్తున్న కెవిఆర్, జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రతిభా పురస్కారాల మహోత్సవంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివద్ధి చేసేందుకు పెద్దఎత్తును నిధులు ఖర్చు చేస్తోందన్నారు. ప్రధానంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నాడు నేడు పేరుతో పలు అభివద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు మనసుపెట్టి విద్యా బోధన చేయడంతోపాటు విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత ఉండేలా తీర్చిదిద్దటంలో ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఎంతో ఉన్నత చదువులను అభ్యసించి సమాజానికి చెడు చేసే విద్యార్థి కంటే చదువు లేనప్పటికీ వ్యవసాయం చేస్తూ ఎంతోమందికి ఆహార భద్రత కల్పిస్తున్న రైతే గొప్పవాడన్నారు. ట్రస్ట్ అధ్యక్షులు, పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2008 నుంచి నిర్వహిస్తున్న ఈ ట్రస్టు కార్యక్రమాలు ఎన్టీఆర్ జిల్లాలో చేయడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. విద్యా రంగానికి సేవ చేయటం, విజ్ఞానంతో కూడిన సమాజ స్థాపనకు తోడ్పడుతున్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించడం తమ సంస్థ లక్ష్యాలన్నారు. మనదేశంలో విద్యారంగంపై ప్రభుత్వం పెడుతున్న ఖర్చును మరింత పెంచాలన్నారు. ప్రధానంగా పరిశోధన రంగంపై ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో పెడుతున్న ఖర్చు చాలా తక్కువన్నారు. ఈ అంశాన్ని పాలకులు గుర్తించి విద్యారంగంపై మరింత శ్రద్ధ చూపాలని కోరారు. అనంతరం పురస్కారాల ప్రదానం జరిగింది. విద్యా రంగ విశిష్ట సేవా పురస్కారాన్ని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు చలువాది మల్లికార్జున రావుకు ప్రదానం చేశారు. ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణ రావు సహా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్న 41 మంది ఉపాధ్యాయునీ ఉపాధ్యాయు లను కలెక్టర్ ఢిల్లీరావు చేతుల మీదుగా సత్కరించారు. ఈ సభకు యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.సుందరయ్య స్వాగతం పలికారు. ఎంబివికె బాధ్యులు పి.మురళీ కష్ణ, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్, ప్రముఖ విద్యావేత్త గుమ్మా సాంబశివరావు, గోళ్లనారాయణరావు తదితరులతో సహా పలువురు విద్యావేత్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.